## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకే టెక్నాలజీ సెంటర్ సందర్శన

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** విద్యార్థిని విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే అందుకే టెక్నాలజీ సెంటర్ ను సందర్శించినట్లు ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహనాల తయారీ, వాటి ఉపయోగాలను పరికరాలను అమర్చే విధానాలను ప్రత్యక్షంగా త్రీడీ పెయింటింగ్ విధానాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించడం వలన విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించవచ్చనీ వ,పరిశ్రమలో ఉపయోగించే కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు.కొన్ని సార్లు, పరిశ్రమ సందర్శనల ద్వారా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని. ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థులకు సందర్శనలు వారి చదువు, కెరీర్ కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.విద్యార్థులు మాట్లాడుతూ ఈ సెంటర్ ను సందర్శించే వరకు ఐటిఐ లో ఇంత గొప్ప అవకాశం,టెక్నాలజీ ఉందని తెలుసుకున్నామన్నారు.ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ,కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్స్ ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## సోదర భావాన్ని పెంపొందించడం కోసమే రాఖీ పౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**విద్యార్థి దశ నుండే దేశం పట్ల భక్తిని కుటుంబ సభ్యుల పట్ల ప్రేమను పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం సుల్తానాబాద్ లోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్టు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు.గత 28 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని , నేడు పట్టణంలోని స్వప్న కాలనీ లో గల ఇండియన్ పబ్లిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తను విద్యార్థి దశలో ఉన్నప్పుడు ప్రారంభించిన ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు, ప్రతి సంవత్సరం నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, రాఖీ కట్టినప్పుడు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అని ఒకరినొకరు పలుకుతూ చేసే సంభాషణ వల్ల దేశం పట్ల భక్తిని పెరుగుతుందని, కుటుంబ సభ్యుల పట్ల ప్రేమ అనురాగం పెంపొందడం జరుగుతుందని, దానికి తోడు విద్య నేర్పుతున్న గురువుల పట్ల గౌరవ మర్యాదలు ఉంటాయని అన్నారు.ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు సుల్తానాబాద్ లో ప్రతి సంవత్సరం నిర్విరామంగా కొనసాగుతూ వస్తున్నాయని కుల మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకుంటారని అన్నారు. రాఖి కట్టడం అనేది ప్రతి ఒక్కరు దీని యొక్క చరిత్ర తెలుసుకోవాలనీ, ఒక అక్క ఒక తమ్మునితో ఒక చెల్లి ఒక అన్నకు కట్టడమే కాదు ఎవరు ఎవరికైనా రాఖీలు పట్టి తను నీతో ఎప్పుడూ సోదర భావంతో ఉంటామని, నీకు ఎలాంటి ఆపద వచ్చినా నీవు వెంబడి నడుస్తామని చెప్పడం కోసం ఈ రక్షక బంధం కార్యక్రమం కొనసాగుతుందని దీనికి ఇన్ని సంవత్సరాల నుండి సహకరిస్తూ వస్తున్న ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు మాటేటి కృష్ణప్రియ, సంజీవ్, పాల్గొన్నారు.

## తాటిపల్లి పాఠశాలను తనిఖీ

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల బాలికల పాఠశాలను గురువారం విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు ను ఆరా తీశారు.పాఠశాల లైబ్రరీ, ల్యాబ్ యొక్క వినియోగంపై ఉపాద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెసన్ ప్లాన్స్ టీచింగ్ డైరీలు , బేస్ లైన్ జవాబు పత్రాలను తనిఖీ చేశారు. ఈ నెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న దుర్గాప్రసాద్ ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. అనంతరం ఇంటర్మీడియట్,SSC పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను,ప్రిన్సిపాల్ మానస సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము ,మండల విద్యాధికారి జయసింహ రావు, పాల్గొన్నారు.

## వినూత్న సేవా కార్యక్రమానికి ప్రవీణ్ కుమార్ శ్రీకారం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** మానవసేవే మాధవసేవగా భావించి కలమషం లేని నిచ్చలమైన మనసుతో నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మరో వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు.పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నిత్యం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఆపదలో ఉన్నామని అడగడమే ఆలస్యం హర క్షణం ఆలోచించకుండా తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు ఆపదలో ఉన్న వారికి నిత్యం చేస్తూ ఉంటారు. సేవ చేయడమే తన దృఢ సంకల్పంగా ఏర్పరచుకున్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తన పేరుతో ప్రవీణ్ కుమార్ కిట్టు అనే ఒక వినూత్న సేవా కార్యక్రమానికి అతి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రవీణ్ కుమార్ కిట్టును సుల్తానాబాద్ కు చెందిన బాలింత మహిళలకు అందజేయడం జరుగుతుందని ప్రవీణ్ కుమార్ అన్నారు. బాలింత మహిళలకు తోపాటు పుట్టిన బిడ్డకు ఉపయోగపడే విధంగా ప్రవీణ్ కుమార్ కిట్టులో మదర్ నైటీ, బాలింతకు శక్తి కోసం ఉపయోగపడే విధంగా పోషక ఆహారం డబ్బా, బేబీ ఆయిల్, బేబీ సోప్, దోమతెర, పుట్టిన బిడ్డకు దుస్తులు దాదాపు 3,000 రూపాయల పై చిలుకు విలువగల వస్తువులను ప్రవీణ్ కుమార్ కిట్టు లో పొందుపరిచి అందజేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద బాలింత మహిళలకు సహాయ సహకారాలు అందిస్తూ చేదోడువాదోడుగా ఉండే విధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు ఎవరికైనా ప్రవీణ్ కుమార్ కిట్ అవసరమున్న వారు తనని సంప్రదించవలసిందిగా కోరారు.

## ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందాం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** పద్మశాలీలం ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకుందామని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి అన్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ దినోత్సవమైన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో స్థానిక పూసాల రోడ్ లో చేనేత కార్మికులను సన్మానించి,స్వీట్లు పంపిణీ చేసి చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వేముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ ఓదెల దేవస్థాన చైర్మన్ గా చీకట్ల మొండయ్య, డైరెక్టర్ గా సామల యమున లకు నియామకానికి అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మండల పద్మశాలీ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులకు ఆదుకోవాలని , ప్రభుత్వ పరంగా అమలయ్యే సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, ప్రధాన కార్యదర్శి తుమ్మ రాములు, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, రవి, పరశురాములు, ఆడెపు చంద్రమౌళి, చిప్ప భాస్కర్, భూర్ల ధనుంజయ్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష




**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ అధ్యక్షులు డాక్టర్ తిరుమల్ రావు,320జి జి.ఈ.టి. కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ లు అన్నారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు,320జి జి.ఈ.టి. కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ల సహకారంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర, గాజులు, పసుపు, కుంకుమలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి బాలింతలకు సీమంతం నిర్వహించామని తెలిపారు. అలాగే అమృతతుల్యమైన తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన పోషకపదార్థాలు పుష్కలంగా ఉంటాయని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టించడం వలన శరీర భాగాలు త్వరగా, దృఢంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. తల్లిపాలతో దీర్ఘకాల వ్యాధి నిరోధక శక్తిగా ఏర్పడి, మంచి టీకాలుగా పనిచేస్తుందని, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటును నివారించి శరీర బరువును సమతుల్యంగా ఉంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, వెంకటేశం, జూపల్లి మాధవరావు, రాజు, సునీత, మౌనిక, సంపత్, విజయ, కుమార్ లతోపాటు బాలింతలు పాల్గొన్నారు?

## ఓదెల దేవస్థానం డైరెక్టర్‌కు ఘన సత్కారం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా సుల్తానాబాద్ కి చెందిన సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ సతీమణి యమున ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ కు చెందిన పాత్రికేయులు దంపతులు ఇద్దరినీ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు టీకే రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, బోయిని వినోద్, సామల రాజేంద్రప్రసాద్, ఆకుల కర్ణాకర్, సుంక మహేష్ లతోపాటు పాల్గొన్నారు.

## టిపిసిసి ఆధ్వర్యంలో యువ న్యాయవాదులకు ఆన్ లైన్ శిక్షణ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** టిపిసిసి ఆధ్వర్యంలో యువ న్యాయవాదులకు ఆన్లైన్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మార్గదర్శకత్వంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ కమలాకర్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష కు హాజరుకానున్న యువ న్యాయవాదులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ యం.వరలక్ష్మి న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. ఆసక్తి గల న్యాయవాదులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అభిలాష్ ఆశ్రిత్ మొబైల్ నెంబర్ 9133035555 కు తెలంగాణ బార్ కౌన్సిల్ గుర్తింపు కార్డుతో పంపించి ఆగస్టు 10 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ బోయిని భూమయ్య, వైస్ ప్రెసిడెంట్ అవునూరి సత్యనారాయణ, న్యాయవాదులు రుద్రారపు నర్సయ్య, జోగుల రమేష్, పెగడ శ్యామసుందర్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, కరుణాకర్, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన బిజెపి ప్రధాన కార్యదర్శి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండల వీరబద్రియ వీరముష్టి సంఘము నూతన కార్యవర్గం ని గురువారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆగుల్ల రాములు, ప్రధాన కార్యదర్శిగా కాడారి శ్రీను, కోశాధికారిగా మల్యాల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిట్టపల్లి యాదగిరి, ఉపాధ్యక్షులుగా కడారి సంజీవ్ సహాయ కార్యదర్శిగా మిట్టపల్లి సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ నూతన కార్యవర్గాన్ని అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లో పాల్గొనేలా విద్యార్థులకు శిక్షణ

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి మోడల్ స్కూల్ హైదరాబాద్ కు చెందిన సోహం అకాడమీ వారు తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి జగ్గిత్యాల 8, 9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్ అకాడామిక్స్ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోబోటిక్స్ పైన శిక్షణ ఇచ్చారు. శిక్షణ ఇచ్చిన వంద మంది విద్యార్థులలో 15 మంది విద్యార్థులను ఎంపిక చేసే వారికి ఈ విద్యా సంవత్సరంలో వివిధ దశలవారీగా రోబోటిక్స్ పైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్ లో విద్యార్థులు పాల్గొనేలా శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులందరికీ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగేష్ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌస్ నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపించకూడదని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# తల్లిబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వాసుపత్రి సేవలు




**ప్రజాపక్షం/కరీంనగర్:** తల్లిపాలు అమృతంతో సమానమని, ఇవి కేవలం బిడ్డ ఆకలి తీర్చడమే కాకుండా ఔషధంలా పనిచేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సంధర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా సంయుక్త ఆద్వర్యంలో కళాభారతిలో తల్లిపాల ప్రయోజనాలపై ఏర్పాటు చేసిన తల్లులు, స్వయం సహాయక సభ్యుల అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. సాధారణ ప్రసవం, సిజేరియన్ చేసినా మొదటి గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమయం వృథా చేయకూడదని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తల్లిపాల ఆవశ్యకతను ప్రతి మహిళకు వివరించాలని సూచించారు. గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్‌కు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్‌ను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రూపొందించి ఆ సేవలను అమలు చేస్తారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడమే మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలో తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేశామన్నారు. బిడ్డకు ఆరు నెలలపాటు తల్లిపాలు తప్ప వేరే ఆహారం, నీరు ఇవ్వరాదన్నారు. ఆరవ నెల నుంచి అనుబంధ పోషకాహారం ప్రారంభించాలని తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతపై ప్రొఫెసర్ బీజు ఆద్వర్యంలో చల్మెడ నర్సింగ్ కళాశాల విధ్యార్థులు ప్రదర్శించిన నాటకం, నృత్య రూపకం ఆకట్టుకున్నాయి. సరస్వతి, వెంకటరమణ, వేణుమాధవ్,సబిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు , తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల,పట్టణ పద్మశాలి సంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనం లో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల సంఘం సమావేశం నిర్వహించిన అనంతరం పద్మశాలి ల ఆరాధ్య దైవం మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాల వేసి మగ్గం నేశారు.మానవాళికి మన రక్షణకు బట్టలు నేసిన చేనేత రంగం ఆర్థిక సంక్షోభం లో ఉందని చేనేత కార్మికుల ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు సంఘ ఐక్యతకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, చెందోలి మాజి సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లి మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మాజి ఉప సర్పంచ్ ఓడ్నాల ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మ ణ్,కోశాధికారి అంకం లింబాద్రి,ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్,మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్ వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాలికలు, మహిళలకు విటమిన్లులు, ప్రోటీన్లులపై అవగాహన

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా జగిత్యాల ప్రాజెక్ట్ పరిధి జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, పొలస సెక్టార్ లోని లక్ష్మీ పూర్ గ్రామ అంగన్వాడి సెంటర్ లలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 వ వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అని పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంటలోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి అని, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వారి పరిధిలో కిషోర బాలికలకు, గర్భిణిలకు, బాలింతలకు ఏఏ కూరగాయలు, పండ్లలలో ఎలాంటి విటమిన్లులు, ప్రోటీన్లులు గురించి వారికి అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజశ్రీ, శ్రీలక్ష్మి , మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లులు, ఆయాలు, తల్లులు, గర్భిణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుదాం




**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుదామని కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికులను ఏకతాటి పైకి తీసుకువచ్చి వారి సమస్యల సాధన కోసం పోరాటాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్నమల్లయ్య ఆశయ సాధన కోసం ప్రతి గౌడ కులస్తులు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 2 నుంచి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సూచించారు. ఈ నేపథ్యంలో అమరులను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. . గీతకార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని, పెండింగ్‌లోని రూ.12.94 కోట్ల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, గుడాల సంపత్ గౌడ్, తాళ్లపల్లి చిన్న రాజయ్య గౌడ్, తాళ్లపల్లి చిన్నచంద్ర గౌడ్, మిడ్డి మల్లేశం గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.

## బిసిల పేరుతో ముస్లింలకు రిజర్వేషన్‌లు ఎలా ఇస్తారు?



**ప్రజాపక్షం/చొప్పదండి:** ముస్లింలను బిసి రిజర్వేషన్ జాబితా నుంచి తొలగించితే బిసిలకు రిజర్వేషన్ పెంచడానికి బిజెపి సిద్ధంగా ఉందని, బిసిల పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ ఆడే నాటకాన్ని ప్రజలు గమనించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో బిజెపి రూరల్ మండల శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆద్వర్యంలో జరిగిన తిరంగా ర్యాలీ సన్నాహక సమావేశంలో తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో జాతీయ భావాలను పెంపొందించడానికి బిజెపి తిరంగా ర్యాలీలు నిర్వహిస్తుందని, అదే మాదిరిగా రాబోయే వారం రోజుల్లో మండలంలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. బిజెపి నిర్వహించే తిరంగా ర్యాలీ ద్వారా యువకులలో రాజకీయ కార్యకర్తల్లో దేశభక్తిని పెంపొందించాలని, ప్రతి కార్యకర్త ఈ తిరంగా ర్యాలీలో పాల్గొనాలని ఆహ్వానించారు. 70 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బిసిలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా, దేశంలో ప్రధానమంత్రిగా బిసిని నియమించుకోలేని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు దొడ్డిదారిన రిజర్వేషన్లు కల్పించడానికి జంతర్‌మంతర్‌లో జరిపే నాటకాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపిటిసి ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపిటిసిలు గొల్ల గట్టయ్య తోట కోటేష్, మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి భూమిరెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, మొగిలి సారయ్య, పాల్గొన్నారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మ ణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో పారమిత విధ్యార్థి ప్రతిభ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** వరంగల్ జిల్లాలో ఈ నెల 5 నుంచి 7 వరకు తెలంగాణ జూడో అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో కాడెట్ జూనియర్స్ చాంపియన్‌షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విధ్యార్థి టి.రణవీర్ రాజ్ అండర్ 90 కెజి విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ తెలిపారు. ఈ సంధర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రణవీర్ రాజ్‌ను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియియం ప్రసాద్, వినోద్‌రావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టియస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాద్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ గోలి సుధాకర్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధితుడికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం:** మంథని మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్ తండ్రి రాం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని గురువారం మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ పరమర్శించి, అనారోగ్యంపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట మార్కెట్ కమిటీ చెర్మన్ కుదుదుల వెంకన్న, మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అక్కపాక సదయ్య, కొండా మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి సరోజన అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా 2,50,000 ఎల్‌ఓసి చెక్కును ఇప్పించారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సరోజన హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. కాగా మెరుగైన వైద్యం కోసం సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి ,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు.రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఏరియా హాస్పిటల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి ఏరియా హాస్పిటల్ ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్. ఏరియా హాస్పిటల్ లో ఉన్న సమస్యలపై యాజమాన్యం తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, గండి ప్రసాద్, దాసరి అనిల్, వేముల అశోక్, సంతోష్, భాస్కర్, పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న బైంసా సబ్ కలెక్టర్..

**ప్రజాపక్షం/బైంసా :** బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మావారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బైంసా డిప్యూటీ కలెక్టర్ సంకేత్ కుమార్,అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అమ్మవారి నెలకొన్న జిల్లాలో విధులు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపిన సంకేత్ కుమార్,ప్రత్యేక పూజలు అనంతరం శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

## విశ్వకవి.... రవీంద్రనాథుడు

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** భారత జాతీయ గీత రచయిత, నోబెల్ బహుమతి గ్రహీత, శాంతినికేతన్ స్థాపకుడు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో ఠాగూర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, రచయిత, తత్వవేత్త బెంగాల్ సామాజిక పునరుజ్జీవనోద్యమ సంస్కర్త అని, 19వ శతాబ్దం చివరలో 20వ శతాబ్దం ఆరంభంలో ఆధునిక వాదంతో బెంగాల్ సాహిత్యం మరియు భారతీయ కళను పునర్నిర్మించాడని, ఠాగూర్ రచించిన గీతాంజలి కవితా సంకలనం కు సాహిత్యం లో నోబెల్ బహుమతి లభించిందని,ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ను గెలుచుకున్న మొదటి ఆసియావాసి (యూరోపియన్ కాని వ్యక్తి) కావడం దేశానికే గర్వకారణం అని, ఇది భారతీయ ఆధ్యాత్మిక మరియు సాహిత్య వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందని, ఠాగూర్ అత్యంత ప్రభావవంతమైన భారతీయ రచయితలలో ఒకరు అని, ప్రపంచ స్థాయి సాహిత్య వారసత్వాన్ని మిగిల్చారని, బెంగాల్ లోని బోల్పూర్ లో శాంతినికేతన్ స్థాపించారని, పాఠశాల ను కళాశాల గా తదుపరి విశ్వభారతి విశ్వవిద్యాలయం గా మారిందని నేడు ప్రపంచం



లోని వివిధ ప్రాంతాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తారని ఇది భారతీయులుగా మనకెంతో గర్వ కారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్వేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన బిల్లులు యుకుబేర్ నుండి వినహాయించాలి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు, పాఠశాలలకు ఉచిత గ్యాస్ చేయాలని. కోత్త మెనూకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అదనపు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తు, (సిఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు కార్యదర్శి ముత్యాల గౌరమ్మ, ఇందూరి సులోచన , ఆగస్టు 6న చలో హైదారాబాద్ విద్యాశాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమానికి పాల్గోనేందుకు వెళ్తున్న (సిఐటియు )మధ్యాహ్నం భోజనం 200 మంది కార్మికులను కోరుట్ల, మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం , మల్లాపూర్, పోలీసులు ముందస్తు ఆరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా కార్మికులకు 5 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందిగా మారిన పరిస్థితి , కోడిగుడ్ల 10 నెలలు బిల్లులు, వంట బిల్లులు చెల్లించక, పైగా మూడు కోడిగుడ్లు పెట్టాలని పాఠశాలలో ఉపాధ్యాయులు ఓత్తిడి చేస్తున్నారు. 10 నెలల నుండి జీతాలు రాక కార్మికులకు అప్పులు చేయాల్సి వస్తుంది. మేము రాష్ట్ర ప్రభుత్వానికి రాసి పంపామని యుకుబేర్ లో మీ బిల్లులు ఉన్నాయి మాకు సంబంధం లేదని అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సక్రమంగా సాగాలంటే బకాయిలు, వేతనాలు, తక్షణమే చెల్లించి యుకుబేర్ నుండి వినహాయించి గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. భోజన నిర్వహణకు కట్టెల పోయ్యి వాడోద్దని గ్యాస్ సౌకర్యం ఉండాలని అధికారులు పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఒకపక్క ప్రభత్వం స్టవ్వు మాత్రమే మేము ఇస్తాము సిలిండర్ కార్మికులు కొనుక్కోవాలని చెప్తున్నారు. కార్మికులు వ్యక్తిగతంగా ఉపయోగించకుండా బడి పిల్లలకు మాత్రమే వంట చేసేందుకు ఉపయోగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ను పత్రి పాఠశాలకు ఉంచితంగా సరఫరా చేయాలి, కోత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించి వారి డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్ పల్లి , ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కార్మికులు పాల్గోన్నారు.

## తల్లిపాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** బిడ్డకు తల్లిపాలు పట్టించడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని వైధ్యశాఖ సూపర్‌వైజర్ ఎలిజిబెత్ అన్నారు. గురువారం నిజాంసాగర్ మండలకేంద్రంలోని బంజపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె తల్లిపాల విశిష్ఠత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీంరావు, అంగన్‌వాడీ కార్యకర్త అనిత, కారోబారి సాయిలు, ఆశా కార్యకర్త పార్వతి పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో డబ్బుల వసూలుపై విచారణ

**ప్రజాపక్షం/వేములవాడ :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ప్రతినిధులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల ఎరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా వస్తున్న ఆరోపణలతో గురువారం దేవాదాయ శాఖ అధికారులు విచారణ జరిపారు. గత కొన్ని రోజులుగా ఒక ఆడియో క్లిప్ సోషల్ వి ఎడియాలో వైరల్ కావడంతో కార్యాలయం దృష్టికి వచ్చిన వెంటనే ఆడియో క్లిప్ విషయమై దేవస్థానంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సంప్రదించి విచారణ చేపట్టారు. అయితే ఆడియో క్లిప్లో వినిపించిన గొంతు దేవస్థానంకు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సరఫరా చేసే ప్రణయన్ హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సర్వీసెస్, శాన్వి సర్వీసెస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ, శివ బాలాజి కన్సెల్టన్సిలకు సూపర్



వైజర్గా వ్యవహరిస్తున్న బూర్ల లక్ష్మి నారాయణదిగా గుర్తించారు. రాజన్న ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాబాయి ఆదేశాల మేరకు వేములవాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణారావు, డిప్యూటి కమీషనర్ టి. వెంకటేష్ ను ఈ విషయమై విచారణ పూర్తి చేసి నివేదిక అందించాలని ఆదేశించడంతో విచారణ జరిపినట్లు అధికారులు తెలిపారు.

## డిఎలను చెల్లిస్తూ పిఆర్‌సిని ప్రకటించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న 5 డిఏలను విడుదల చేస్తూ, పిఆర్సి ని ప్రకటించాలని టి.ఆర్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ బోయన్న గారి నారాయణలు ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. గురువారం ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.డిఎ అనేది ద్రవ్యోల్బణం కారణంగా పెరిగే జీవన వ్యయాన్ని భర్తీ చేయడానికి ఉద్యోగులకు చెల్లించే ఒక రకమైన భత్యం అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్సీ అమలు చేయాలనీ గత పి ఆర్ సి వేతన సవరణ సంఘం అమలుకు గడువు ముగిసి రెండేళ్లు గడిచిన ప్రభుత్వం ఇంతవరకు పి ఆర్ సి నీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. పిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, మండల గౌరవాధ్యక్షులు శ్యామ్ సుందర్ శర్మ, అధ్యక్షులు మహేశుని లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఓరగంటి భాస్కరాచారి పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ మండలంలోని శాత్రాజుపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని విశేషంగా నిర్వహించారు. డిజైన్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన విద్యార్థినులు పాత చేనేత వస్త్రాలను పునర్వినియోగించుకుని స్వయంగా రూపొందించిన



వస్త్రాలతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించి, అనంతరం క్యాట్ వాక్ చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె. లావణ్య గారు, వైస్ ప్రిన్సిపల్ బి. సుమలత గారు, డిజైన్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఫౌజియా భాను గారు, అధ్యాపకులు పూజిత, పల్లవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. కె. లావణ్య గారు మాట్లాడుతూ – "చేనేత రంగం భారతదేశ సాంప్రదాయ సంపదను ప్రతిబింబిస్తుంది. ఇలాంటి రంగాలను ప్రోత్సహించడం ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా భావించాలి. నిఫ్ట్ వారి సౌజన్యంతో నిర్వహించబడుతున్న నాలుగు సంవత్సరాల డిజైన్ అండ్ టెక్నాలజీ పూర్తి ఉచిత కోర్సు తెలంగాణ రాష్ట్రంలోనే టిజిఎస్‌డబ్ల్యూఆర్‌డిసి (మహిళా) వేములవాడ కళాశాలలో నిర్వహించబడుతుందని నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తయిన అనంతరం నేరుగా పీహెచ్.డి చేసే అవకాశం ఉంటుందని విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## కెకె మహేందర్‌రెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూల్‌కు వెలుతున్నాడు. ఉదయాన్నే పాఠశాలకు ఆటోలో ప్రయాణించి ప్రమాదానికి గురైన బాలుడిని రాజన్నసిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ ఇంచార్జీ కేకె మహేందర్‌రెడ్డి పరామర్శించారు.గురువారం ఆయన హస్పిటల్‌కు వచ్చి ఆటో ప్రమాదంలో కాలువిరిగిన బాలుడిని ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామి ఇచ్చారు.జిల్లా కలెక్టర్‌కు చరవాణిలో మాట్లాడి వైద్యఖర్చులు కింద ఖర్చులు ఆర్థిక పరంగా ఆదుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లుగా సమాచారం.ప్రస్థుతం బాలుడి పరిస్థితి నిలకడగానే ఉందని భాధితుడు రిజ్వాన్ ఆరోగ్యపరిస్థితిని ఆసుపత్రి నిర్వాహకులు జి.సత్యనారయణ స్వామిని ఆరోగ్యపరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. సద్దిలక్ష్మారెడ్డి, చెన్నిబాబు, లింగంగౌడ్, రాంరెడ్డి, బండారి బాల్రెడ్డి, నందికిషన్, రాజ్‌కుమార్, రవి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌మూర్తి, తిరుపతిగౌడ్,ఉన్నారు.

## ఫ్రాడ్‌కాల్స్‌తో జాగ్రత్త..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సైబర్ నేరాలపై ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి అద్వర్యంలో ఫ్రాడ్‌కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని శ్రీచైతన్య కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఏపికే ఫైల్‌ఫ్రాడ్,జాబ్ ఫ్రాడ్,డిజిటల్ అరెస్ట్,లోన్ ఫ్రాడ్,ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ జరుగుతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చెప్పారు. పోలీసు సైబర్ వారియర్ సిబ్బంది శ్రీనివాస్, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎంశ్రీఎంపిపిఎస్ విద్యార్థులకు ఉచిత హెల్త్ చెకప్

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని పిఎంశ్రీఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత జనరల్ హెల్త్ చెకప్‌ను గురువారం నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని బట్టి ఎత్తు, బరువు, ఇతర ఆరోగ్య అంశాలను డాక్టర్ బి. సంధ్యారాణి పర్యవేక్షణలో ఫార్మసిస్ట్ అంజలి, ఏఎన్‌ఎం ఎన్.గౌరి తో కలిసి పరీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత(హైజిన్) ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, పౌష్టికాహారం వంటి ఉపయోగకరమైన అంశాల గురించి వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఉదయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం మంచి విద్యకు పునాదిలాంటిదని, ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లల్లో ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి, ప్రముఖులు పూలమాలలు వేశారు. జై నేతన్న.. జై నేతన్న అనే నినాదాలు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్డర్లు, యార్న్ బ్యాంకు, స్కూల్ యూనిఫాం, విద్యుత్ సబ్సిడీ అంశాలను పలువురు ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు, నేత కార్మికులు, పాల్గొన్నారు.

## మహిళ పట్ల ఫోన్‌లో అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్

**ప్రజాపక్షం/వేములవాడరూరల్:** వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల ఫోన్ అసభ్యకరంగా మాట్లాడటం, వేధించటం వంటి చర్యల కారణం గా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరం గా వ్యవహరించిన మహిళలను శారీరకంగా మానసికంగా హింసించిన, ఫోన్ ద్వారా గాని సోషల్ మీడియా ద్వారా గాని మహిళలను వేధించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.మహిళలు వారిపై జరుగుతున్న చర్యలు మౌనంగా భరించద్దు అని దైర్యంగా ముందు కు వచ్చి సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ జిల్లా షీ టీమ్ కి గాని సంప్రదించాలి అని బాధిత మహిళ వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు.

# గాలిలో ఆగిపోయిన గల్ఫ్ కార్మికుని గుండె

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాముల శ్రీధర్ గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్‌లో జీవనం కొనసాగించగా నిన్న దమము నుండి హైదారాబాద్ కు వస్తుండగా మార్గ మధ్యంలో విమానంలో శ్వాస ఆడటం లేదని సిబ్బందితో తెలియజేయగా విమానన్నీ వెంటనే ముంబై అత్యవసర ల్యాండింగ్ చేయడం జరిగింది. వెంటనే స్పందించిన డాక్టర్లు సిబ్బంది అతనికి సిపిఆర్ చేయగా ఎలాంటి చలనం లేకపోవడంతో మరణించినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

# హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులు పరిశీలన



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసేందుకు ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ భవనం ను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయుకుడు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణంలో 11వ వార్డు మైయస్సార్ అర్బన్ కాలనీలో ఒక కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న. ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను షాకీర్ సిద్ధికి పరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ భవన నిర్మాణం ద్వారా మైయస్సార్ కాలనీ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. హెల్త్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలకు, షాకీర్ సిద్ధికి, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నరసయ్య, చంద్రకాంత్, వెంకన్న, సాయిలు, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

# వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామానికి చెందిన గూల సాయిబాబా తండ్రి సాయిలు అనే 27 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి జూలై 25, 2025 న ఇంటి నుండి వెళ్ళిపోయి ఇప్పటికి తిరిగి రాలేదని నిజాంసాగర్ పోలీసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అదృశ్యమైన వ్యక్తికి మతిస్థిమితం లేదని సాయిబాబా తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అతని ఆచూకి కొరకు వెతుకుతున్నట్లు పేర్కొన్నారు. సాయిబాబా ఆచూకీ తెలిసిన వారు నిజాంసాగర్ ఎస్సై సెల్ 871286172, లేదా నిజాంసాగర్ పోలీస్టేషన్ నెంబర్ 8712666221 నెంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# కోర్టు కాంప్లెక్స్ పట్టణంలోనే నిర్మించాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ :** నగరానికి దూరంగా కాకుండా,పట్టణానికి నిర్మల్ బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని కోరింది.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి మల్లారెడ్డి,మాట్లాడుతూ కొత్తగా జిల్లా కలెక్టరేట్ ను పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో నిర్మించడం వల్ల ప్రజలు ఇప్పటికే రవాణ సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని,అదే పరిస్థితి కోర్టుల విషయంలో పునరావృతం కాకూడదని విజ్ఞప్తి చేవారు.ప్రస్తుతం కోర్టు ఉన్న ప్రాంగణానికి దక్షిణ దిశలో ఉన్న పాత ఎమ్మార్వో,ఆర్అండ్ బి కార్యాలయాల స్థలాన్ని కలిపితే,హైకోర్టు సూచించిన ఐదు ఎకరాల స్థలం అవసరం తీరుతుందని వారు తెలిపారు.ఒక వేళ ఆ స్థలం సరిపోకపోతే,కలెక్టర్ నివాసం కోసం కేటాయించిన పాత ఇరిగేషన్ కన్స్ట్రక్షన్ ఆఫీస్ ఏరియాలో జడ్జీల నివాసాలను నిర్మించవచ్చని సూచించారు.ఈ రెండు స్థలాలు నగరానికి మధ్యలో ఉండటం వల్ల నిర్మల్ తో పాటు బైంసా,ఖానాపూర్ తదితర




ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు,ముఖ్యంగా మహిళా బాధితులకు కోర్టు సిబ్బందికి రవాణా సౌకర్యాలు,భద్రత విషయంలో సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.పట్టణానికి దూరంగా కోర్టు భవనం నిర్మిస్తే,ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు ఆర్థిక భారం కూడా పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అంపోలి నర్సారెడ్డి,క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి రత్నం,న్యాయవాదులు మధుకర్,సాయికుమార్,రమణ,రాజు,రవి పాల్గొన్నారు.

# నిర్మల్‌లో నిరసన కార్యక్రమం

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో బహుళజాతి కంపెనీలు దేశాన్ని విడిచి వెళ్లాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆగస్టు 13న నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా నిర్మల్‌లోని గాంధీ పార్కులో నాయకులు పోస్టర్లను విడుదల చేశారు.క్విట్ ఇండియా ఉద్యమం 83వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నిరసనలు నిర్వహిస్తున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు తెలిపారు.ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న బహుళజాతి కంపెనీలు భారత వ్యవసాయాన్ని విడిచి వెళ్లాలని నినాదాలు చేస్తూ ఆగస్టు 13న నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని తరిమిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బహుళజాతి కంపెనీలు దేశం విడిచి వెళ్లాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.నిరసనలో భాగంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను,అలాగే భారత్‌ఇంగ్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కాపీలను దహనం చేస్తామని చెప్పారు.దేశవ్యాప్తంగా అన్ని



జిల్లా కేంద్రాల్లో నూ ఆగస్టు 13న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,రైతులు,కూలీలు,వ్యవసాయ కార్మికులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి జే.రాజు,అఖిల భారత రైతు సంఘం సీనియర్ నాయకులు ఎస్.ఎన్.రెడ్డి,టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న,ఐఎఫ్‌టియూ,జిల్లా అధ్యక్షురాలు హరిత,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకుర్ తిరుపతి,జిల్లా నాయకులు కె.శ్రీనివాస్,నల్వాల భూమన్న,బర్కుంట గంగారం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు భుక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన మస్కాపూర్ విద్యార్థి

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ముద్రకోల శివసాయి స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల ఐటీలో సీటు సాధించాడు.ఈ సందర్భంగా విద్యార్థి శివసాయి తో పాటు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించారు.శివసాయి ఇటీవల 10వ తరగతి పూర్తి చేసి స్పోర్ట్స్ కోటాలో ట్రిపుల్ ఐటీలో సీటు కోసం దరఖాస్తు చేసుకోగా ఆగస్టు 6న వెలువడిన ఫలితాల్లో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు.విద్యార్థి శివసాయి జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ లో రాణించాడు.విద్యార్థి మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతూ గత సంవత్సరం నిర్వహించిన ఎస్జీఎఫ్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని స్వర్ణపతకం సాధించి తెలంగాణ రాష్ట్రం నుండి డిల్లీలో



నిర్వహించిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.విద్యార్థి సాధించిన ధ్రువపత్రాలు,పతకాల ఆధారంగా స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక కావడం పాఠశాల నుంచి మొదటిసారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పీఈటీ షేక్ ఇమ్రాన్ ను ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య,పాఠశాల యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు...

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపివో వాణిశ్రీ మాట్లాడుతూ పుట్టిన ప్రతిబిడ్డకు తల్లిపాలు పట్టించాలని, పాలలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉండడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి మెరుగు పడడంతో పాటు బిడ్డకు మొదటి టీకాగా పని చేస్తుందని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని కాబట్టి ప్రతి బిడ్డకు డెలివరీ అయిన వెంటనే పాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర పానీయాలు ఇవ్వకూడదని, ఆరు నెలలు నిండిన తరువాత అనుబంధ పోషక ఆహారం మొదలు పెట్టాలని రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహా




రంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు సంతోష్ కుమార్, రవి ఏసిడిపివో మౌనిక, సూపర్‌వైజర్ లత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు జమున, సుజాత, స్వప్న, స్వరూప, జల, వినీల, శారద, జమున, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ధర్మపురి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రెస్‌క్లబ్‌కు గురువారం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ పాత్రికేయులు సోంశెట్టి మురళి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొంక వర ప్రసాద్(ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా చిలుముల రాజేందర్( నమస్తే తెలంగాణ), ఉపాధ్యాక్షులుగా రెంటం శంకర్(మన తెలంగాణ), వడ్లూరి రవీందర్(టీవి 5)లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ సభ్యులు సోంశెట్టి మురళి(ఆంధ్రజ్యోతి), స్థంభంకాడి శ్రీనివాస్(టి న్యూస్), కోరుట్ల శ్రీరాములు( సాక్షి), స్థంభంకాడి అశోక్(ప్రజాపక్షం), రేణికుంట రమేష్(వార్త), ఆర్తి శ్రీకాంత్(ఈనాడు రూరల్), ఉత్తెమ్ పెద్దన్న(బిగ్ టీవి), రంగు శ్రీనివాస్, కళ్యాడపు శ్రీనివాస్( భారత్ టీవి), చీర్ల రమేష్, కొంక సుధీర్,పాల్గొన్నారు.

# ఇల్లు ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారంటూ పిర్యాదు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ఇల్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారంటూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధూరు గ్రామానికి చెందిన గోపు లలిత మండల పరిషత్‌లో గురువారం అధికారులను కలిసి పిర్యాదు చేసింది. ఈ సందర్భంగా గోపు లలిత తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రాచకొండ సునిత ఇంటి నెంబర్ 618 నెంబర్ గల తన సొంత ఇంటిలో నివాసం ఉంటుందని, బిఆర్ఎస్ నాయకుని అండదండలతో స్థానిక ఎమ్మెల్యే కోటాలో రాచకొండ సునీతకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు గోపు లలిత తెలిపారు. గ్రామంలో అధికారులు తగిన విచారణ చేపట్టి ఇల్లు ఉన్న రాచకొండ సునీతకు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లును రద్దు చేసి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి అధికారులు ఆదుకోవాలని పిర్యాదులో పేర్కొన్నట్లు గోపు లలిత తెలిపారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో గురువారం డిసిఎంఎస్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ. రాజ్ కుమార్, తహశీల్దార్ బిఎస్ఎస్ వర ప్రసాద్, సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఎరువుల అమ్మకాలు ఈ పాస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలని, కాలం చెల్లిన ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని నిర్వాహకులను హెచ్చరించారు. మండలంలో ఇప్పటికే 17 వందల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. రైతులు సీజన్‌కు సరిపోయే యూరియాను స్టోరేజ్ చేయకుండా తమకు అవసరం ఉన్నంత మేరకే యూరియాను కొనుగోలు చేయాలని రాజ్ కుమార్, వర ప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ఓల్డ్ హైస్కూల్‌ను తనిఖీ

**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఓల్డ్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థన సమయంలో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో లైబ్రరీ ల్యాబ్ యొక్క వినియోగంపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెసన్ ప్లాన్స్ టీచింగ్ డైరీలు, బేస్ లైన్ జవాబు పత్రాలను, భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి చంద్రకళ, మహేష్, రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బజరంగ్ సేన

**ప్రజాపక్షం/మల్యాల:** మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికీ చెందిన బూస అంజయ్య గత నెలలో దుబాయ్ లో రోడ్ ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలిసిందే . మృతుడు కుటుంబం అత్యంత నిరుపేద లు కావడంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బజరంగ్ సేన యూత్ సభ్యులచే సమకూర్చిన నగదు 8 వేల 500 రూపాయల లో 6500 రూపాయల విలువ గల నిత్యవసర సరుకులతో పాటు 2000/రూపాయల నగదు అందించి తమ ఉదారతను బజరంగ్ సేన యూత్ సభ్యులు చాటుకున్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి : బోగే ఉపేందర్



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆసుపత్రి ముందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు చెల్లించకుండా, పిఎఫ్, ఇఎస్ఐ డబ్బులు కట్టకుండా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నారు. గత కొంతకాలంగా అధికారులను పలుమార్లు కోరినా చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగులకు సేవలందిస్తూ రోజువారీ జీవితం కొనసాగిస్తున్న కార్మికులకు వేతనాలు లేక కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించాలన్న డిమాండ్‌తో అధికారులను కలిశామని, కానీ సమస్య పరిష్కారంలో ఆసక్తి కనబర్చడం లేదని ఆరోపించారు. కేవలం కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ల కోసం కొంతమంది అధికారులు కార్మికుల హక్కులను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వమే కార్మికులకు నెలవారీ వేతనాలు కార్పొరేషన్, గ్రీన్ ఛానల్ ద్వారా 5వ తేదీలోపు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలతో పాటు, పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేసి, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో రాము, ఇమ్రాన్, సాయి, తిరుమల, పుష్ప, మీనాక్షి, రాజేష్, నరేష్, భాగ్య, శారదా, నిర్మల, మునేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఏడు ఆవులు మృతి



**ప్రజాపక్షం/తిర్యాణి:** తిర్యాణి మండలంలోని కైరిగూడ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం పిడుగు పడిన ఘటనలో ఏడు ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన గిరిజన రైతులు మేత కోసం తమ ఆవులను పంట పొలాలకు తీసుకెళ్తుండగా, అకాల వర్షం ఉరుములతో ప్రారంభమైంది. ఇదే సమయంలో పిడుగు పడటంతో ఆవులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. లక్ష్మీపూర్, కైరిగూడ గ్రామాలకు చెందిన నైతం రఘు, సెడ్మకి సముద్రబాయి, ఆత్రం లింగారావు, సెడ్మకి హనుమంతరావు, వెడ్మ ప్రవీణ్, మాడవి విజయలక్ష్మి, నైతం పొల్లు అనే గిరిజనులకు చెందిన ఆవులే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తమ కుటుంబాలకు జీవనాధారమైన ఆవులు మృతి చెందడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుంటే, ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందించాలని వారు కోరుతున్నారు.

## ఐటిఐలో స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం / జన్నారం :** ప్రభుత్వ ఐటిఐలో ఖాళీ సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి. రాములు తెలిపారు. మొదటి విడతలో మిగిలిన సీట్లను వాకీన్ ప్రాతిపదికన భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని నేరుగా కళాశాలకు రావాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఎటిసి)లో కూడా అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల పని దినాల్లో సంప్రదించాలని సూచించారు.

## చెట్ల పొదలు తొలగింపు

**ప్రజాపక్షం / హాజీపూర్:** రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హాజీపూర్ ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపారు. గురువారం హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్ 63 కు ఇరువైపులా పెరిగిన చెట్ల పొదలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల కొమ్మలు రహదారిపైకి వంగి ఉండటంతో వాహనదారులకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రాంతంలో దృశ్యమానత తగ్గడం, పక్కన నుండి జంతువులు రోడ్డుపైకి రావడంలాంటి సమస్యలు ఉన్నాయని, అందుకే ప్రమాద నివారణ కోసం చెట్ల పొదలు తొలగించాం అని పేర్కొన్నారు.ఎఎస్ఐ ఎస్.కె. చాంద్, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, తిరుపతి పాల్గొన్నారు.

## నట్టల నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్



**ప్రజాపక్షం / మంచిర్యాల :** జిల్లాలో ఆగస్టు 11న జాతీయ నులిపురుగుల దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల వయస్సు కలిగిన 1,58,480 మందికి ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల వల్ల పిల్లల్లో రక్తహీనత, జ్ఞాపకశక్తి లోపం, ఆకలి తగ్గడం, కడుపునొప్పి, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. నట్టల నివారణకు జిల్లాలో 930 అంగన్‌వాడీ కేంద్రాలు, 650 ఆశా కార్యకర్తలు, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 149 ఉపకేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్ కాలేజీలు పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయస్సు పిల్లలకు టాబ్లెట్ చూర్ణం చేసి అర టాబ్లెట్, రెండు నుంచి మూడు సంవత్సరాల వారికి ఒక టాబ్లెట్ చూర్ణంగా ఇవ్వాలన్నారు. మూడు నుంచి 19 ఏళ్ల పిల్లలకు టాబ్లెట్ చప్పరించి నీళ్లతో త్రాగించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాత్రలు ఇంటికి ఇవ్వరాదని, ఖాళీ కడుపుతో మందు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నట్టు తెలిపారు. విద్యాశాఖ, రెవెన్యూ, మైనారిటీ, ట్రైబల్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో పాటు యూనిసెఫ్, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్.అనిత, బుక్క వెంకటేశ్వర్, పద్మ పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి.. విధులను బహిష్కరించిన లాయర్లు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** న్యాయవాది నారా హరిపై దాడి జరిగిన ఘటనను నిరసిస్తూ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఆసిఫాబాద్, సిర్పూర్ ప్రాంతాల్లో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాపర్తి రవీందర్, శ్రీనివాస్ మాట్లాడుతూ నరహరి కోర్టు విధులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా, రెబ్బెన మండలం నంబాల వద్ద కొందరు దుండగులు ఆయనపై దాడికి పాల్పడటం దారుణమని పేర్కొన్నారు. సివిల్ సమస్యలు ఏవైనా కోర్టు ద్వారా పరిష్కరించుకోవాల్సిందే కానీ వ్యక్తిగతంగా దాడులకు పాల్పడడం నిషేధించదగ్గదని స్పష్టం చేశారు. ఘటన అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడినవారి ఫిర్యాదుతో స్పందించిన ఎస్ఐ, నరహరిని విచారణ చేయకుండానే ఎస్‌సి, ఎస్‌టి కేసు పెట్టబోతున్నట్టు బెదిరించారని ఆరోపించారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో 'లాయర్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. నరహరిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ కోసం వెంటనే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టి.సురేష్, సతీష్ బాబు, ముక్తా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతి పథకం సమయానికి చేరాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల :** విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు సకాలంలో, సమర్థవంతంగా అందాలని జిల్లా పరిశీలకులు శ్రీనివాసాచారి అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డిసిఇబి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనిఫారంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, తాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనం, స్కాలర్‌షిప్స్ వంటి పథకాలు విద్యార్థులకు సమయానికి అందేలా చూడాలి. ఒకరు కూడా ప్రభుత్వం అందించే ప్రయోజనాల నుంచి విరమించరాదు అని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించే విషయంలో మండల విద్యాధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. యుడైస్ ప్లస్, మధ్యాహ్న భోజన యాప్ లలో వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలన్నారు. జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ, మండల విద్యాధికారులు రోజుకు కనీసం రెండు పాఠశాలలు సందర్శించాలి. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, బోధన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ, మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో మోర్తాడ్ పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ ఎస్ఐ బి.రాము మాట్లాడుతూ.. గంజాయి, సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్,గ్రామాల్లో గణేష్ ఉత్సవాల నిర్వహణ తదితర వాటిపై చర్చించామన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయం కాదు... బిసిల ఆత్మగౌరవ పోరాటం...



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** బిసిలకు అన్ని హక్కులు వచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అవేజ్ డిమాండ్ చేశారు. ఓవైపు రిజర్వేషన్లు రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారమని బిజెపి చెబుతుందని.... మరోవైపు కేంద్రంపై నెపాన్ని నెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు టైంపాస్ ధర్నాలు చేస్తే బిసి బిడ్డలు ఊరుకోరన్నారు. బిసి రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రంలోని బిసిలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ టౌన్ అధ్యక్షులు అల్జాపూర్ గంగామణి, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రజాక్, ఓబిసి అధ్యక్షులు కర్తాడి కృష్ణ, యూత్ అధ్యక్షుడు సాయితేజ తదితరులున్నారు.

## ఆర్మూర్ సబ్‌కలెక్టర్‌ను కలిసిన మల్లెల లక్ష్మణ్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** నూతనంగా ఆర్మూర్ డివిజన్‌కు రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఐఎఎస్‌లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్మూర్‌లో పదవి బాధ్యాతలు చెపట్టిన ఐఎఎస్ అధికారి అభిజ్ఞాన్ మాళవియాను గురువారం నాడు భీమ్‌గల్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెల రాజశ్రీలక్ష్మణ్ మర్యాధపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశాల్ తదితరలు ఉన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** తల్లిపాలు చిన్నారులకు అమృతంతో సమానమని, ఇవి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని అంగన్వాడీ సూపర్వైజర్ ఆసీన అన్నారు. గురువారం మండలంలోని చేడ్వాయి 1, 2, గుంట్లపేట్ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు సిద్ధమవుతుంది. తల్లిపాలలో ఉండే పోషకాలు శరీరానికి రక్షణగా నిలుస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పి, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, కవిత, తిరుపతమ్మ, అబ్దుల్ ఉన్నిసా, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రు పాలు తప్పనిసరి: ఐసిడిఎస్ పిడి రౌఫ్ ఖాన్

**ప్రజాపక్షం / జన్నారం :** తల్లిపాలు చిన్నారులకు శ్రేయస్కరమని, ముర్రుపాలే మొదటి రోగనిరోధక ఆయుధమని ఐసిడిఎస్ పిడి రౌఫ్ ఖాన్ తెలిపారు. గురువారం తపాలపూర్ సెక్టార్ ఆధ్వర్యంలో చింతగూడ రైతు వేదికలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు పూర్తి పోషకాహారం అందుతుందని, తల్లికి రొమ్ము క్యాన్సర్, రక్తస్రావం వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. తల్లిపాలలో ఉండే ప్రోటీన్లు, విటమిన్లు శిశువును రక్తహీనత బారిన పడకుండా కాపాడతాయని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించి అభినందించారు. సూపర్వైజర్ దీపావాహిని, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఏ.లక్ష్మి, టీచర్లు అనిత, జాడి సంజీవరాణి, జమున, కవితా, శ్రీవాణి, నిర్మల, సంధ్య రాణి, విజయ, సుశీల, గంగరాజు లక్ష్మి, జ్యోతి,పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలతో అన్ని రకాల వైద్య సేవలు

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం / నందిపేట్ :**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ చికిత్సలతో పాటు గర్భిణీలకు స్తానికంగానే సుఖ ప్రసవాలు (కాన్పులు) కూడా చేయాలన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనికీలు చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపిడివో కార్యాలయాలను తనిఖీ చేశారు. ముందుగా పిహెచ్‌సిని తనిఖీ చేసిన కలెక్టర్, ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. పిహెచ్‌సితో పాటు దీనిపరిధిలోని ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన బ్లడ్ శాంపిల్స్ ను డిహబ్‌కు పంపిస్తున్న తీరును పరిశీలించారు. వ్యాక్సినేషన్, టిబి ముక్త్ బారత్ అభియాన్ కార్యక్రమాల అమలు ఏఎన్‌సి చెకప్‌లు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. సుశిక్షితులైన స్టాఫ్ నర్సు ఉన్నప్పటికి స్తానికంగా కాన్పులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతినెల కనీసం రెండు కాన్పులు స్తానికంగా జరిగేలా కృషి చేయాలని, గర్భిణీలకు స్తానిక పిహెచ్‌సిలో డెలివరి చేసే సదుపాయం అందుబాటులో ఉందని ఏఎన్ఎంలు, ఆశాల ద్వారా వివిధ సమావేశాలలో మహిళలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభంకర్‌కు సూచించారు. నార్మల్ డెలివరిలతో పాటు అన్ని రకాల వైద్య సేవలు పిహెచ్‌సిల ద్వారా అందినపుడే ప్రభుత్వం వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం పెంపొందుతుందని అన్నారు. కాగా పిహెచ్‌సి పనితీరు చక్కగా ఉందని కలెక్టర్ సంతృప్తివ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న బోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంలను ఆదేశించారు. విద్యార్థులు ముఖ హాజరు నమోదును పరిశీలించగా, పలువురు విద్యార్థులు హాజరును ఎఫ్ఆర్ ఎస్ ద్వారా నమోదు చేయకపోవడాన్ని గమనించారు. ఎంఇవో రామకృష్ణను ఫోన్ ద్వారా ఈ విషయమై కలెక్టర్ ప్రశ్నించారు. ఎఫ్ఆర్ఎస్ విధానం అమలును ఎందుకు పర్యవేక్షించడం లేదని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సాంకేతిక ఇబ్బంది ఉంటే సంబందిత విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని, బహుళ ప్రయోజనాలను ఆశిస్తు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ హాజరు విధానం నూటికి నూరు శాతం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మన ఊరు మన బడి కింద నూతనంగా నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇంకా ఏమైనా సదుపాయాలు అవసరముంటే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు దారి మళ్లింపు

**ప్రజాపక్షం/బోధన్:**గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షానికి బోధన్ పట్టణంలోని షర్బాతి కెనాల్ లో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు వెళ్లేందుకు అంతరాయం కల్గడంతో కెనాల్ కల్వర్టును జేసీబీతో పెకిలించారు. దీంతో అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి. అధికారులు కల్వర్టు మరమ్మతులు చేసేందుకు ట్రాఫిక్ అధికారుల సహకారంతో భారీ గేట్లు ఏర్పాట్లు చేసి ప్రయాణికులను దారి మళ్లిస్తున్నారు.ఇదిలా ఉండగా బోధన్ బస్టాండ్ నుంచి బాన్సువాడ, పోతంగల్, బీర్కూర్, మెదక్, జహీరాబాద్ వెళ్లే బస్సులను బోధన్ ప్రయాణ ప్రాంగణం నుంచి ఆచన్‌పల్లి, బైపాస్ బాబా గర్డెన్ ఏక చక్ర నగర్, రవి గార్డెన్ మీదుగా రాకపోకలు సాగుతున్నాయి. అధికారులు షర్బత్ కెనాల్ కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేసి దూర భారాన్ని తగ్గించాలని ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణీకులు కోరుతున్నారు.

## రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

### సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు




**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :**రేషన్ కార్డులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో 664 రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డులో మార్పులు చేర్పులు జరిగిన 5099 నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిర్పూర్ ఎంఎల్ఎ పాల్వాయి హరీష్‌బాబు పాల్గొని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణి జరుగుతుందని ప్రజలు రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేవలం ఆహారభద్రత కోసమే కాకుండా గుర్తింపు కార్డుగా, ఆరోగ్య శ్రీ, తదితర సేవల కోసం ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక కిలో రేషన్ బియ్యంపై 29 రూపాయలు ఖర్చు పెడుతుందని, సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుకర్, మార్కెట్ కమిటి చైర్మన్ దేవయ్య, భాజపా మండల అధ్యక్షుడు పుల అశోక్, కార్తీక్, సుమన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దాలి

### అదనపు కలెక్టర్ చంద్రయ్య



**ప్రజాపక్షం/మంచిర్యాల :**జిల్లా మొత్తాన్ని నిరక్షరాస్యులేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య పిలుపునిచ్చారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఆయన జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకుడు శ్రీనివాస చారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 'ఉల్లాస్' కార్యక్రమంలో మూడు ముఖ్యాంశాలపై దృష్టి పెట్టామని తెలిపారు. వాటిలో 15 ఏళ్లు దాటిన నిరక్షరాస్యులకు విద్య అందించడం, 10వ తరగతి, ఇంటర్‌లో అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా చేయడం, ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి చేయూత అందించడమని వివరించారు. ప్రతి మండలం నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల స్థాయిలో శిక్షణ తీసుకుని, గ్రామాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 1971 నుంచే వయోజన విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో 31,435 మంది నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మోతిబిందు ఆపరేషన్లు

**ప్రజాపక్షం/ధర్పల్లి :**జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశ్రీ ఆదేశాల మేరకు ధర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో 19 మందికి గురువారం కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 15 మందికి మోతిబిందు ఆపరేషన్ల కోసం ఆయన్స్ కంటి ఆస్పత్రి ఆర్మూర్‌కు పంపామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్‌రెడ్డి, ఆప్తాల్మిక్ అధికారి హరినాథ్ నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుజాత, భూలక్ష్మి, మురళి, సురేష్, కృష్ణ, పద్మ, సంతోష్, నరేందర్, పద్మ, నవీన్ పాల్గొన్నారు.

## నేషనల్ డీ వామింగ్ డే అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అంగన్‌వాడీ కార్యకర్తలకు నేషనల్ డి వామింగ్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించామని మోర్తాడ్ ఎంఈఓ డి.సమ్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నులి పురుగుల టాబ్లెట్లు ఏ విధంగా విద్యార్థులకు అందించాలో వివరించామని మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణే లక్ష్యం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమంతో పాటు సింగరేణి పరిరక్షణే తమ ప్రధాన ధ్యేయమని ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు అన్నారు. గురువారం శ్రీరాంపూర్‌లో సింగరేణి యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ మెమోరాండంలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దు చేయాలని, అన్ఫిట్ కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించాలని, హౌసింగ్ పథకం కింద సొంతింటి కల నెరవేర్చాలని, పెర్క్స్‌పై ఐటి మినహాయింపు వర్తింపజేయాలని, భూగర్భ గనుల ప్రారంభానికి ప్రణాళిక రూపొందించాలని, సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశాలు మళ్లీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాత క్వార్టర్ల స్థానంలో కొత్తవివేసి, బదిలీ విధానాన్ని రద్దు చేయాలని, నూతన ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని, 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీం రావ్, గరిగ స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, శీలం చిన్నయ్య, బీమ్ రవి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, జీవన్ జోయల్, పిన్నింటి మల్లారెడ్డి, ఆర్ గోపాల్ రెడ్డి, మనోజ్, ప్రవీణ్, చాట్ల అశోక్ పాల్గొన్నారు.

## అశోక్ సాగర్‌లో గుర్తు తెలియని శవం లభ్యం




**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో ఉన్న అశోక్ సాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. గురువారం ఉదయం చెరువులో తేలియాడుతున్న మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఆరవ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి సుమారు 50సంవత్సరాల వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## చెరువు, కుంటను తలపిస్తున్న ఆర్యనగర్, అర్బన్ పార్కు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రతి సంవత్సరం పార్కు మెయింటెనెన్స్ కోసం లక్షల్లో వెచ్చిస్తున్న పార్కు మాత్రం చెరువు కుంటను తలపించేలా తయారైంది. గురువారం ఉదయం కురిసిన వర్షానికి నీటితో నిండిపోయింది. ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే టెలికాం కాలనీలోని పార్కు చెరువు కుంటల మారుతుందని దీని విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికంగా ఉన్న ఇళ్లలోకి పాములు, దోమలు, విషపురుగులు వస్తున్నాయని వీటితో విషజ్వరాలు వస్తున్నాయని, దీంతో కాలనీవాసులు భయందోళన పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదని మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఆర్మూర్ సబ్ కలెక్టర్‌ను కలిసిన హనీఫ్



**ప్రజాపక్షం / ఆర్మూర్ :**ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెరుగుతున్న విడిసి గ్రామ అభివృద్ధి కమిటిలు పెత్తనాలు సామాజిక కుల బహిష్కరణ ఘటనలపై జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు షేక్ అనీఫ్ ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియాని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో షేక్ అనీప్ మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్‌లో చోటు చేసుకుంటున్న సామాజిక అన్యాయాలను పేద బడుగు ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలను సమగ్రంగా వివరించారు. విడిసి సభ్యుల అణచివేత ధోరణుల వల్ల గ్రామీణ ప్రజలు మానసికంగా భౌతికంగా వేధింపులకు గురవుతున్నారని కొన్ని గ్రామాల్లో కుల బహిష్కరణలు జరుగుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించిన సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ప్రతి ఒక్క ఫిర్యాదును తీసుకొని తగిన విచారణ చేపడతాం, న్యాయం జరిగేలా చూడడం మన బాధ్యత అనివిడిసిలకుకఠినమైన హెచ్చరికలుజారీచేస్తామని స్పష్టం చేశారు.

## ఉచితంగా మోతిబిందు ఆపరేషన్లు

**ప్రజాపక్షం/నిజామాబాద్:**జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశ్రీ ఆదేశాల మేరకు ధర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో 19 మందికి గురువారం కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 15 మందికి మోతిబిందు ఆపరేషన్ల కోసం ఆయన్స్ కంటి ఆస్పత్రి ఆర్మూర్‌కు పంపామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్‌రెడ్డి, ఆప్తాల్మిక్ అధికారి హరినాథ్ నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుజాత, భూలక్ష్మి, మురళి, సురేష్, కృష్ణ, పద్మ, సంతోష్, నరేందర్, పద్మ, నవీన్, రేఖ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి సరఫరా చేస్తున్న ఆరుగురు నిందితుల అరెస్టు

ప్రజా పక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని అక్రమ గంజాయి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తు లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్. బి.సురేష్ బాబు వివరాలు వెల్లడిస్తూ కోరుట్ల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ వెనుక ఆరుగురు వ్యక్తులు, గంజాయి తాగుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు కోరుట్ల ఎస్ఐ ఎం.చిరంజీవి ఆధ్వ ర్యంలో కోరుట్ల పోలీస్ సిబ్బంది, ఆకస్మిక దాడి చేసి అట్టి ఆరుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 500 గ్రాముల (అరకిలో)(15000/విలువగల) గంజాయి, మూడు బైకులు, 5 సెల్ ఫోన్ లు సీజ్ చేయడం జరిగిందని కోరుట్ల, జగిత్యాల పట్టణానికి చెందిన ఆరుగురు వ్యక్తులు, కోరుట్ల నుండి మూడు మోటార్ సైకిల్ మీద బయలుదేరి నిర్మల్ లోని ఒక వ్యక్తి వద్ద అరకిలో (500 గ్రాములు) సుమారు 15 వేల విలువగల గంజాయి అమ్మడానికి కొనుక్కొని వచ్చి , వారు అక్కడ గంజాయి తాగుతూ, ఎవరైనా వస్తే అమ్ముదామని అక్కడ ఉండగా వారిని కోరుట్ల పోలీసులు పట్టుకున్నారు. వారికి గంజాయి సరఫరా



చేసిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని. ఇట్టి ఆరు గురు వ్యక్తులని కోర్టు వారి ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్ట ణాన్ని గంజాయి రహిత పట్టణముగా మార్చాలని ఉద్దే శంతో కోరుట్లలో గంజాయిని నిర్మూలించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ గంజాయి అమ్మే వారిని, సరఫరా చేసే వారిని అలాగే తాగే వారిని, గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి దాని గురించే పని చేయుచున్నామని ఇట్టి ఆరుగురు వ్యక్తులను పెట్టుకోవ డంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్ఐలు ఎం.చిరంజీవి , రామచంద్రం, పోలీస్.కానిస్టేబుల్లు రాజేశ్వరరావు, పురుషోత్తం, గట్టు శ్రీనివాస్ లను, పై అధికారులు అభినందించారు.

## కోర్టు కాంప్లెక్స్ పట్టణంలోనే నిర్మించాలి

ప్రజాపక్షం/నిర్మల్: నగరానికి దూరంగా కాకుండా,పట్టణానికి నిర్మల్ బార్ అసోసియే షన్ ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని కోరింది.గురు వారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బార్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి మల్లారెడ్డి,మాట్లా డుతూ కొత్తగా జిల్లా కలెక్టరేట్ ను పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో నిర్మించడం వల్ల ప్రజలు ఇప్పటికే రవాణ సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని, అదే పరిస్థితి కోర్టుల విష యంలో పునరావృతం కాకూడదని విజ్ఞప్తి చేవారు. ప్రస్తుతం కోర్టు ఉన్న ప్రాంగణానికి దక్షిణ దిశలో ఉన్న పాత ఎమ్మార్వో, ఆర్అండ్ బి కార్యాలయాల స్థలాన్ని కలిపితే, హైకోర్టు సూచించిన ఐదు ఎకరాల స్థలం అవసరం తీరు తుందని వారు తెలిపారు. ఒక వేళ ఆ స్థలం సరి పోకపోతే, కలెక్టర్ నివాసం కోసం కేటాయిం చిన పాత ఇరిగేషన్ కన్స్ట్రక్షన్ ఆఫీస్ ఏరి యాలో జడ్జీల నివాసాలను నిర్మించవచ్చని సూచించారు.ఈ రెండు స్థలాలు నగరానికి మధ్యలో ఉండటం వల్ల నిర్మల్ తో పాటు బైంసా,ఖానాపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు,ముఖ్యంగా మహిళా బాధితులకు కోర్టు సిబ్బందికి రవాణా సౌకర్యాలు,భద్రత విష యంలో సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొ న్నారు.పట్టణానికి దూరంగా కోర్టు భవనం నిర్మిస్తే,ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు ఆర్థిక భారం కూడా పడుతుందని వారు ఆందో ళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అంపోలి నర్సారెడ్డి ,క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి రత్నం, న్యాయ వాదులు మధుకర్, సాయికుమార్, రమణ, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘ ప్రమాణ స్వీకారం

ప్రజాపక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో స్వర్ణకార ప్రమాణ స్వీకారం కార్య క్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన కస పర్తి సత్యానారాయణని జిల్లా అధ్యక్షులు మూగల మారుతి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్‌కుమార్, సత్యనారాయణని జిల్లా అధి కార ప్రతినిధిగా నియమించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎంఎల్ఎ సంజయ్‌కుమార్ విచ్చేసి వారి చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు. శ్రీనివాస్, తోగిటి రమేష్, పబ్బోజి గంగాధర్, వేగ్యారపు రాము, మండలోజి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## చదువుతోపాటు జ్ఞానాన్ని అందించే వాడే గురువు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఐఎల్పి ఉల్లాస్ (నవభారత్ సాక్షరత కార్య క్రమం)ను అందరూ కలిసి విజయ వంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు తెలి పారు.నిర్మల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మే రాత్ పేట్ నందు నిర్వహిస్తున్న నవభారత్ సాక్షారత కార్యక్రమం పై ప్రతి మండలం



నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ క సందర్భంగా కీలక సూచనలు చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు యొక్క విలువ ప్రతి ఒక్కరికి తెలుసు అని,చదువు ద్వారా సమాజంలో మోసపోవడం అనేది జరగదని ఆయన సూచిం చారు.అందుకే జిల్లాలోని గుర్తించబడిన నిరక్షరాస్యులు అందరికీ విద్యను అందించి వారి ద్వారా అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ప్రయోజనాలకు తెలియచేస్తూ,ఈ కార్యక్రమం పని చేస్తూ చదువుకోవడానికి చక్కగా ఉపయోగపడుతుం దని,అందువలన అందరితో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందర్నీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దా లని,వారి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన తెలియజేసారు.అదేవిధంగా ఈ శిక్షణ అనంతరం తదు పరి మండల స్థాయి గ్రామస్థాయిలోని వాలంటీర్ టీచ ర్లకు చక్కగా శిక్షణను అందించి గ్రామస్థాయిలో స్వయం సహాయ బృందాలతో మమేకమై ఈ కార్యక్ర మాన్ని కొనసాగించాలన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యాశాఖకు సంబంధించిన అనేక యాప్లు ఉన్నాయని తెలుసుకుని,వాటిని గురించి వివరించడం జరి గింది.కాబట్టి ప్రతి ఉపాధ్యాయుడు సాంకేతికంగా కూడా ముందుండి విద్యార్థులలో అభివృద్ధిని తీసుకురా వాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్య అధికారి తిరుపతిరావు,విద్యాశాఖ సమన్వయక ర్తలు నరసయ్య ప్రవీణ్ కుమార్ స్థానిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రవిబాబు రిసోర్స్ ఉపాధ్యాయులు నాగుల రవి,శ్రీనివాస్ రెడ్డిలు,ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

## సిమెంటు స్తంభం కాదు.కర్ర స్తంభమే..!

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : మండల కేంద్రంలో ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న ఒక కర్ర స్తంభం ఇప్పుడు తీవ్ర ఆరోపణలకు దారితీసింది.పది కుటుంబాలు నివసించే ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా కోసం మొదటి నుంచి ఒక కర్ర స్తంభమే ఉంది.గతంలో ఎన్నడూ సిమెంట్ స్తంభం ఏర్పాటు చేయలేదు.ఈ కర్ర స్తంభం చాలా బలహీనంగా మారి,ఎప్పుడు కూలిపోతుం దోనని స్థానికులు భయపడుతున్నారు.అంతే కాకుండా,ఈ స్తంభం వద్ద విద్యుత్ తీగలు చేతికి అందేంత కిందకు వేలాడుతూన్నాయి.



**మంజూరైన సిమెంట్ స్తంభాలు ఏమ-య్యాయి.?**

ఈ ప్రాంతంలో కొత్త సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని మండల కేంద్రానికి నిధులు మంజూరైనప్పటికి,ఇప్పటికీ కర్ర స్తంభమే కొనసాగుతోంది.దీనిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రానికి మంజూరైన సిమెంట్ స్తంభాలను ఒక ఉన్నత విద్యుత్ అధికారి తన స్వార్థం కోసం వేరే మండలానికి తరలిస్తు న్నారు.అధికారుల నిర్లక్ష్యంతో పాటు అవినీతి కూడా ఈ సమస్యకు కారణమని ప్రజలు మండిపడుతున్నారు.

**ప్రాణాలు పోతేనే స్పందిస్తారా..?**

ప్రతి నెలా సకాలంలో బిల్లులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ,ప్రజల భద్రత విషయంలో ఎందుకు చూపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం,కొంతమంది అధికారుల స్వార్థపూరిత చర్యల కారణంగా తమ ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిం దని ఆవేదన చెందుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి,మంజూరైన సిమెంట్ స్తంభాలను ఇక్కడే ఏర్పాటు చేయాలని,అలాగే,సిమెంట్ స్తంభాలను అక్ర మంగా తరలిస్తున్న అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు..

ప్రజాపక్షం/బైంసా: దివ్యాంగ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైంసా మండలం వాలేగాం గ్రామం పాఠశాలల్లో రక్షాబంధన్ పండుగను ముందస్తుగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాం గుల శక్తి ఫౌండేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఉపాధ్య క్షుడు లక్ష్మణ్,ఉపాధ్యాయులు సోనియా,డీ.రాజేశ్వర్,గ్రామ కార్యదర్శి పోతన్న,దివ్యాంగుల శక్తి ఫౌండేషన్ వారి చేతుల మీదుగా రాఖీలు కట్టించడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తినివ్వచ్చ న్నారు.అనంతరం ఉపాధ్యాయులు సోనియా మాట్లాడుతూ..రాఖీ బంధం అనేది విద్యార్థులతో స్నేహం సోదరి భావం ఐక్యతను పెంపొందించడానికి,రాఖీ కట్టుకోవడం బహుమతులు పంచుకో వడం ద్వారా విద్యార్థుల మధ్య స్నేహం అనుబంధం పెరుగుతుం దాన్నారు.ఈ పండుగ యొక్క ప్రాముఖ్యత సాంస్కృతిక విలువ లను విద్యార్థులు తెలియజేయడం ఎంతైనా ఆవశ్యకత ఉంద న్నారు.మహేష్ మాట్లాడుతూ..రాఖీ పండుగ అనేది "నీకు నేను రక్ష,నాకు నీవు రక్ష " మనమందరం దేశాన్ని రక్షణ వంటి నినా దంతో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలన్నారు.రాఖీ పండుగ సంబంధించిన పాటలు పాడారు.కృత్యాలు,నాటకాలు ప్రదర్శన వంటి కార్యక్రమం నిర్వహించారు.

## బైంసా సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సాంకేత్ కుమార్

ప్రజాపక్షం/బైంసా: బైంసా సబ్ కలెక్టర్గా అజ్మీరా సాంకేత్ కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఉదయం వేళలో హైదరాబాద్ నుంచి ఉద్యోగ బాధ్యతల స్వీకరణ కోసం తరలివచ్చారు.బైంసాలోని కార్యాలయానికి ఉద్యోగ బాధ్యతల స్వీకరణ కోసం తరలివచ్చారు.ఆర్డీవో కోమల్ రెడ్డి,బైంసా తహసీ ల్దార్ ప్రవీణ్ కుమార్ ల నేతృత్వంలో ఆర్డీవో,తహసీల్ కార్యాల యాల అధికారులు,సిబ్బంది సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్కు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.అనం తరం కార్యాలయంలో ఆర్డీవో కోమల్ రెడ్డి నుంచి సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు.సబ్ కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సాంకేత్ కుమార్ కు నియోజక వర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు మర్యాద పూర్వ కంగా కలిసారు.ఉద్యోగ సంఘాల ప్రతి నిధుల సైతం సబ్ కలె క్టర్ను కలిసారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు..

ప్రజాపక్షం/దిలావర్‌పూర్: జాతీయ నులి పురుగుల దినోత్సవం ను విజయవంతం చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ ప్రియాంక,ఎంపీడీవో అరుణ రాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈనెల 11వ తేదీన నిర్వహించే కార్యక్ర మాన్ని అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలకు ఆల్బెండజోలు మాత్రా లను ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో,కళాశాలలో,అంగన్వాడి బడిలో పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థికి అందిం చాలని తెలిపారు.ఈ మాత్రాల వల్ల పిల్లలలో నులిపురుగులు నివా రించబడి,బుద్ధి మాన్యము తొలగి జ్ఞాపక శక్తి పెరిగి ఆరోగ్యవంతు లుగా ఉంటారని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గోవర్ధన్,ఎంఈఓ శంకర్,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యక ర్తలు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అన్నా బహుసాటే జయంతి వేడుకలు..

ప్రజాపక్షం/తానూర్: లోక్ షాయర్ సాహిత్య సామ్రాట్ అన్నా బహు సాటే 105వ జయంతి వేడుకలను మండలంలోని కోలూర్ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న క్రాంతి సేనా ఫోర్స్ రాష్ట్ర అధ్య క్షుడు,ఉత్తమ్ బలేరావ్, కు మండల కాంతి సేనాఫోర్స్,కమిటీ,తర పున ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయనతో కలిసి, మాజీ ఎంపీటీసీ, సురేష్ పటేల్, శంకర్, తులసి రామ్, శ్రీనివాస్ రెడ్డి,నాగేష్, పాషా, ధర్మేందర్, శంకర్, సభ్యు లతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి, సాటే, విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రాంతిసేనా ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్ బలేరావ్ మాట్లాడుతూ..కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహనీయులను ఆద ర్శంగా తీసుకొని,వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.